తుర్కపల్లి : కొండాపురంలో కమ్యూనిటీహాల్‌ను ప్రారంభిస్తున్న బీర్ల ఐలయ్య

ఎన్నికల హామీలు అమలు చేస్తాం

● ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

తుర్కపల్లి, జనవరి 30 : ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని వెంకటాపురం, కొండాపురం గ్రామాల్లో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాళ్లను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారంలో మరో రెండు ఎన్నికల హామీలను అమలు చేసి మహిళలకు తీపికబురు అందిస్తామన్నారు. అంతకుముందు రుస్తాపురంలో నిర్వహిస్తున్న భ్రమరాంభ మల్లిఖార్జునస్వామి ఉత్సవాల్లో భాగంగా నిర్వమించిన రేణుకా ఎల్లమ్మ కల్యాణోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముల్కలపల్లి గ్రామ సమీపంలో ప్రమాదకరంగా ఉన్న రోడ్డు మలుపును పరిశీలించారు. మూలమలుపువద్ద కాళేశ్వరం ప్రాజెక్టు కాల్వ ఉండడం ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వెంటనే ఆయన స్పందించి నేషనల్ హైవే, ఆర్‌అండ్‌బీ ఈఈలు, ట్రాఫిక్ ఏసీపీతో మాట్లాడి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ బూక్యా సుశీలారవీందర్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి నర్సింహులు, జిల్లా ఉపాధ్యక్షుడు ఎలుగల రాజయ్య, సర్పంచ్ మల్లేశం, ఎంపీటీసీ మోహన్‌బాబు, నాయకులు భాస్కర్‌నాయక్, దుర్వాసులు, పవన్ రాజ్ పాల్గొన్నారు.

పుస్తకం ఆవిష్కరణ

యాదగిరిగుట్ట : ఎస్సీ,ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టంపై ప్రజాపర్యవేక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సుర్పంగ శివలింగం, కేసరి యూత్ క్లబ్ అధ్యక్షుడు రేగు బాలనర్సయ్య రూపొందించిన పుస్తకాన్ని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కందుల మల్లేశ్, సుంచు బాలయ్య, దళిత నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



బీఎన్ తిమ్మాపురంలో కాలనీ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అనీల్‌కుమార్‌రెడ్డి

● ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి కలెక్టరేట్, జనవరి 30 : గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే కుంభం అనీల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వడపర్తి, బీఎన్‌తిమ్మాపురం, బండసోమారం, వీరవెల్లి, తుక్కాపురం, నమాత్‌పల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముంపు గ్రామమైన బీఎన్ తిమ్మాపురం ప్రజలకు అండగా ఉంటానన్నారు. ప్రభుత్వ పరంగా బాధితులకు పరిహారం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల, జడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మైనర్లు వాహనం నడిపితే చర్యలు

● జిల్లా రవాణాశాఖ అధికారి రవీందర్

సదస్సులో మాట్లాడుతున్న రవాణాశాఖ అధికారి రవీందర్

వలిగొండ, జనవరి30 : మైనర్లు వాహనాలు నడిపితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా రవాణాశాఖ అధికారి ఘంటా రవీందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పవిత్రాత్మ, గాయత్రి పాఠశాలల్లో విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడుపడం చట్ట ప్రకారం నేరమన్నారు. వారు వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణమైతే తల్లి దండ్రులపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. బైక్ నడిపేటప్పుడు సెల్ ఫోన్ మాట్లాడవద్దని, కారులో సీటు బెల్టు పెట్టుకోవాలని సూచించారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

స్టడీ మెటీరియల్ అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

భువనగిరి కలెక్టరేట్, జనవరి 30 : మండలంలోని చందుపట్ల గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పదో తరగతి విద్యార్థులకు మంగళవారం యువ టీం కన్వీనర్ సూదగాని రాజు, బింగి నరేశ్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో 10 జీపీఏ సాధించిన వారికి నగదు పురస్కారం ఇస్తామన్నారు. కార్యక్రమంలో యువ టీం సభ్యులు కిశోర్, పట్నం ప్రణయ్, కుసుమ సాయితేజ, మాదాసు రుత్విక్, బడే పరిమళరాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాహనదారుడికి మందులు అందిస్తున్న జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ నిర్వాహకులు

పంతంగి టోల్‌ప్లాజా వద్ద వైద్య శిబిరం

చౌటుప్పల్ రూరల్, జనవరి 30 : మండలంలోని పంతంగి టోల్‌ప్లాజా వద్ద మంగళవారం జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్, సన్‌రైజ్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందించారు. కార్యక్రమంలో జీఎంఆర్ ఓఅండ్ ఎం మేనేజర్ సురేశ్, టోల్ ప్లాజా మేనేజర్ సంతోష్ కుమార్, భానుప్రసాద్, నాగకృష్ణ, సాంబశివరావు, రామకృష్ణ, సిద్దార్థ, డాక్టర్ ప్రవీణ్‌రెడ్డి, ఫౌండేషన్ ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్‌లు నరేశ్, సందీప్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చమంటే అవమానిస్తారా .?

● ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి

● మంత్రి కోమటిరెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్

భూదాన్‌పోచంపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

ఆత్మకూరు(ఎం): సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చందర్‌గౌడ్

భూదాన్ పోచంపల్లి, జనవరి 30 : అధికారంలోకి వచ్చి మూడు నెలలు గడవక ముందుకే రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అహంకార పూరితంగా వ్యవహరిస్తూ జడ్పీ చైర్మన్‌ను అవమానించడం సరికాదని, ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అడిగితే అవమానిస్తారా అని ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్ రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం భూదాన్ పోచంపల్లిలో విలేకరులతో మాట్లాడారు. జడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డిపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అందరినీ గౌరవించిన సంగతి మరువకూడదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే ప్రజలు సహించరని హెచ్చరించారు. ఆయన వెంట జడ్పీటీసీ కోట పుష్పలతామల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు బత్తుల మాధవీశ్రీశైలంగౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు సీత వెంకటేశం, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

'జడ్పీచైర్మన్‌కు క్షమాపణ చెప్పాలి'

ఆత్మకూరు(ఎం) : రైతుబంధు డబ్బుల గురించి అడిగిన జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డిని అవమానించేలా మాట్లాడిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, రైతుబంధు సమితి మాజీ మండలాధ్యక్షుడు యాస ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ప్రతిపక్ష నాయకులు, ప్రజలు ప్రభుత్వ పనితీరును నిలదీసినప్పుడు సరైన సమాధానం చెప్పాలేగాని దాడికి దిగడం సరైంది కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, లేకపోతే ప్రజలు తిరగబడేరోజు వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల సెక్రటరీ జనరల్ పంజాల వెంకటేశ్‌గౌడ్, జిల్లా నాయకులు కోరె భిక్షపతి, గడ్డమీది రమేశ్‌గౌడ్, మార్కెట్‌కమిటీ మాజీ డైరెక్టర్ దశరథగౌడ్ పాల్గొన్నారు.

అరాచకాలను చూస్తూ ప్రజలు ఊరుకోరు

రాజాపేట : కాంగ్రెస్ నాయకులు అరాచకాలు సృష్టిస్తూ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై దౌర్జన్యానికి పాల్పడితే ప్రజలు చూస్తూ ఊరుకోబోరని మదర్‌డెయిరీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్‌రాంరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డిని కించపర్చేలా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. సమావేశం నుంచి ఆయనను బలవంతంగా పంపించి వేయడం మంత్రి అహంకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు కూడా అదే పని చేస్తే కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో తిరిగే పరిస్థితి ఉండదని హెచ్చరించారు.

మంత్రి వెంకట్‌రెడ్డి ప్రవర్తన సరికాదు

మోటకొండూర్ : అధికారిక సమావేశంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దురుసుగా ప్రవర్తించడం సరికాదని బీఆర్ఎస్ మండల మాజీ సెక్రటరీ జనరల్ సిరబోయిన నర్సింహులుయాదవ్ అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడారు. మంత్రి హోదాలో ఉన్న వెంకట్‌రెడ్డి అసభ్యకరంగా మాట్లాడడం ఆయనకే అవమానకరమన్నారు. ఆయన వైఖరిని ప్రతిఒక్కరూ ఖండించాలన్నారు. ఆయన వెంట పీఏసీఎస్ డైరెక్టర్ బొబ్బలి యాదిరెడ్డి, నాయకులు అనంతుల జంగారెడ్డి, వెంకటేశ్, మల్గ గౌరయ్య, మల్లేశ్‌మిత్ర, భూమండ్ల బీరయ్య, బొట్ల నర్సింహ, సంజీవరెడ్డి, శ్రీనివాస్ ఉన్నారు.

'మంత్రి కోమటిరెడ్డిని బర్తరఫ్ చేయాలి'

యాదగిరిగుట్ట : మంత్రి పదవిలో ఉండి క్యాబినేట్ హోదా కలిగిన జడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డిని అవమాన పర్చిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సూదగాని హరిశంకర్‌గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రజలు అందించిన పదవిని అడ్డుపెట్టుకొని కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. మంత్రి వెంకట్‌రెడ్డి ప్రవర్తన ప్రభుత్వానికే అవమానకరమని తెలిపారు.

ప్రజాప్రతినిధులను అవమానిస్తే ఫలితం తప్పదు

చౌటుప్పల్ : విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నిరంజన్ గౌడ్

చౌటుప్పల్ : ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొన్న తోటి ప్రజాప్రతినిధులను స్వయంగా మంత్రే అవమానించడం సరికాదని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్ అన్నారు. మంగళవారం చౌటుప్పల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డిని మంత్రి కోమటిరెడ్డి అవమానించడాన్ని తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు నెలలు కాకముందే వారు చేస్తున్న ఆరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని, సరైన సమయంలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. మంత్రి కోమటిరెడ్డి తక్షణమే బేషరుతుగా జడ్పీ చైర్మన్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఢిల్లీ మాధవరెడ్డి, నాయకులు ముప్పిడి శ్రీనివాస్‌గౌడ్, చిన్నం బాలరాజు, బొడిగే ఆనంద్‌గౌడ్, రమేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

'మత్స్యగిరి గుట్టకు బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

వలిగొండ, జనవరి 30 : మండలంలోని వెంకటాపురం గ్రామ పరిధిలోని మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి కొండ గుట్టకు వచ్చే భక్తులకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు బండారు నర్సింహారెడ్డి మంగళవారం యాదగిరిగుట్ట డీఎంకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యగిరి గుట్టకు వచ్చే భక్తులు బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

ఇంటి పన్నులు వంద శాతం వసూలు చేయాలి

● ఎంపీడీఓ నిరంజన్‌వలి

ఆత్మకూరు(ఎం), జనవరి30 : గ్రామాల అభివృద్ధి కోసం గ్రామపంచాయతీలు వందశాతం ఇంటి పన్నుతో పాటు ఆస్తి పన్నులు వసూలు చేయాలని ఎంపీడీఓ నిరంజన్‌వలి ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టాలని, పచ్చదనం పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట సర్పంచ్ జన్నాయికోడె నగేశ్, పంచాయతీ కార్యదర్శి తుమ్మల ఆనంద్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.

నేడు ఖాజీపేట పాఠశాల భవనం ప్రారంభం

బొమ్మలరామారం, జనవరి 30 : మండలంలోని ఖాజీపేట గ్రామంలో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనాన్ని బుధవారం ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య ప్రారంభించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సింగిర్తి మల్లేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

'కేంద్రప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం'

భువనగిరి అర్బన్, జనవరి 30: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవసాయ, కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నదని, దానికి వ్యతిరేకంగా పోరాటం నిర్వహిస్తామని అవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ. జహంగీర్ అన్నారు. మంగళవారం భువనగిరిలోని సుందరయ్య భవన్‌లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పది సంవత్సరాల పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ వ్యవసాయ, సహకార రంగాలను అమ్మడానికి కుట్రలు చేస్తుందని విమర్శించారు. సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు , రాచకొండ రాములమ్మ, జిల్లా ఉపాధ్యక్షుడు పల్లెర్ల అంజయ్య, జిల్లా సహాయ కార్యదర్శి గుంటోజి శ్రీనివాసాచారి, సల్లూరి కుమార్ , కూకుట్ల చొక్కాకు మారి జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ బాలయ్య , దొడ్డి బిక్షపతి ,బోయ యాదయ్య , ఎర్ర ఊశయ్య , మెతుకు అంజయ్య పాల్గొన్నారు.

అమరులకు నివాళులర్పిస్తున్న కలెక్టర్, అధికారులు

అమరుల త్యాగాలను స్మరించుకోవాలి

● కలెక్టర్ హనుమంతు కె. జెండగే

భువనగిరి కలెక్టరేట్, జనవరి 30 : స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ నిరంతరం స్మరించుకోవాలని కలెక్టర్ హనుమంతు కె. జెండగే సూచించారు. మంగళవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సంస్మరణ దినోత్సవంలో ఆయన పాల్గొని రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టరు ఏ.భాస్కర్‌రావు, జిల్లా రెవెన్యూ అధికారి పద్మజారాణి, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు రామ్మూర్తి, గిరిధర్, రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్ కోసం బారులు

మోత్కూరు, జనవరి 30 : మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో ఆరు రోజులుగా భారత్ వంట గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయక పోవడంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం గ్యాస్‌లోడ్ వస్తున్నట్లు తెలుసుకున్న వినియోగదారులు భారత్ గ్యాస్ గోడౌన్ వద్దకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఖాళీ సిలిండర్లను వరస క్రమంలో పెట్టి గంటల తరబడి ఎదురు చూశారు. కొందరికి సిలిండర్లు లభించకగా.. మరి కొందరు వెనుదిరిగారు. ఈ విషయమై కార్యాలయం మేనేజర్ ఆంజనేయులు మాట్లాడుతూ 524 గ్యాస్ సిలిండర్ల లోడ్ రావడంతో వినియోగదారులకు అందించినట్లు తెలిపారు. వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, బుక్ చేసుకున్న వారి ఇండ్ల వద్దకే గ్యాస్ సరఫరా చేస్తామని చెప్పారు.

మోత్కూరు భారత్ గ్యాస్ గోడౌన్ వద్ద గ్యాస్ సిలిండర్లతో వరుస కట్టిన లబ్ధిదారులు

గ్రామాలకు ప్రత్యేకాధికారుల నియామకం

అడ్డగూడూరు, జనవరి 30: సర్పంచుల పదవీకాలం ఈనెల 31తో పూర్తి అవుతుండడంతో గ్రామ పంచాయతీలకు ప్రత్యేకాధికారులను నియమించినట్లు ఎంపీడీఓ చంద్రమౌళి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అడ్డగూడూరుకు వై.ప్రేమలత (ఎంపీఓ), అజీంపేటకు ఎ.నగేశ్ (సీనియర్ అసిస్టెంట్). బొడ్డుగూడెం- జి.దయాకర్ (ఏఈఓ), చిన్నపడిశాల- టి.శ్రీనివాస్ (పీఆర్ఏఈ), చౌళ్లరామారం- పి.దేవేందర్‌రావు (సూపరింటెండెంట్), చిర్రగూడూరు- సీహెచ్. శ్రీనివాస్ (ఎంపీఎస్ఓ), డీ.రేపాక- ఆర్.ఉపేందర్ (ఏఆర్ఐ), ధర్మారం- కె.నవనిత (ఏఈఓ), గోవిందాపురం- పి.వెంకటేశ్వర్లు (ఏపీఎం), గట్టుసింగారం- ఎ.శేషగిరిరావు (తాసీల్దార్), జానకీపురం- పి.శ్వేత (ఏఈఓ), కంచనపల్లి -జె.రాకేశ్‌కుమార్(ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్), కోటమర్తి -ఎల్.చంద్రమౌళి(ఎంపీడీఓ), కొండంపేట- ఎన్.చంద్రశేఖర్ (ఏఈ ఇరిగేషన్), లక్ష్మీదేవికాల్వ- ఎం.సత్యనారాయణ (నాయబ్ తాసీల్దార్), మానాయికుంట- బి.అరుణకుమారి (ఏఓ) వెల్దేవి గ్రామానికి మధురమ్మ (సూపర్‌వైజర్ అంగన్‌వాడీ)ను ప్రత్యేకాధికారిగా నియమించినట్లు ఆయన పేర్కొన్నారు

ఆలేరు : మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న బీఆర్ఎస్ పార్టీ పట్టణాధ్యక్షుడు పుట్ట మల్లేశ్‌గౌడ్, నాయకులు

రాజాపేటలో గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న జడ్పీటీసీ గోపాల్‌గౌడ్

మహాత్ముడికి ఘననివాళి

ఆలేరు, జనవరి30: జాతిపిత మహాత్మా గాంధీ 76వ వర్ధంతిని మంగళవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి, చిత్రపటానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆలేరు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పుట్ట మల్లేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసినివాళుల ర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గంధమల్ల అశోక్ గాంధీ విగ్రహానికి నివాళ్లు లర్పించారు.

రాజాపేట : గాంధీ విగ్రహానికి జడ్పీటీసీ చామకూర గోపాల్‌గౌడ్, బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి రేగు సిద్దులు నివాళులర్పించారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలో ఎంపీపీ తండా మంగమ్మ శ్రీశైలంగౌడ్, జడ్పీటీసీ నరేందర్‌గుప్తా, సర్పంచ్ నగేశ్, మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, ఆర్యవైశ్యసంఘం నాయకులు నర్సయ్య, ఆంజనేయులు, రాజు, వెంకన్న, రమేశ్, సురేశ్, శ్రీహరి

ఆత్మకూరు(ఎం): గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ మంగమ్మ

ఆలేరు రూరల్ : నివాళులర్పిస్తున్న ఎంపీపీ అశోక్, ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు

కుష్టు నిర్మూలనకు కృషి చేయాలి

మెడికల్ కిట్లు అందిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి

భూదాన్‌పోచంపల్లి, జనవరి 30 : కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్ కోరారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చేనెల 13 వరకు అన్ని గ్రామపంచాయతీల్లో కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ యశోద, మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి, డీపీఎంఓ బసవరాజ్, సతీశ్, జ్యోతి, పీహెచ్‌సీ నోడల్ పర్సన్ ఎంఏ బేగ్, సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

సర్పంచులకు సన్మానం

ఆలేరురూరల్, జనవరి 30 : సర్పంచుల పదవీకాలం ముగుస్తుండడంతో మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గంధమల్ల అశోక్, ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు సర్పంచులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందించారు. కార్యక్రమంలో సర్పంచులు బక్క రాంప్రసాద్, ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, ఏసీరెడ్డి మహేందర్‌రెడ్డి, వంగాల శ్రీశైలం, బండ పద్మ, పులుగం పద్మ, లక్ష్మి, సుజాత, వైస్ఎంపీపీ గాజుల లావణ్యా వెంకటేశ్, ఎంపీటీసీలు ఆరె ప్రశాంత్‌గౌడ్, బత్తుల నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సర్పంచులను సన్మానిస్తున్న ఎంపీపీ అశోక్